నేటి దినపత్రిక
సూర్య
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
www.suryaa.com
17వ వసంతంలోకి
మంగళవారం 30 జనవరి 2024 పేజీలు 8

# ముచ్చటగా మూడోసారి - మరోసారి మోడీ సర్కార్




**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్ న్యూస్:** కేంద్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ నియోజకవర్గం ధర్మాపూర్ గ్రామంలో సోమవారం వాల్ పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బూత్ స్థాయి నుంచి నియోజక వర్గం వరకు ప్రతి ఒక్క కార్యకర్త, తన ఇంటి గోడ మరియు పార్టీ కార్యాలయం పరిసరాల్లో ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీ యొక్క కమలం పువ్వు వాల్ పెయింటింగ్ ను వెయ్యాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# ఈవీఎంలు సురక్షితమైనవి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణకు వినియోగిస్తున్న ఈ.వి.యం లు అత్యంత సురక్షితం తో పాటు ఖచ్చితత్వంతో కూడినవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సోమవారం ఉదయం ఐ.డి.ఒ. సి లోని రూమ్ నెంబర్ 10 లో ఈవియం, వి.వి ప్యాట్ ల ప్రదర్శనను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ప్రజా ప్రతినిధులు నమూనా ఓటును వినియోగించి తాము వేసిన అభ్యర్థి కే ఓటు పడిందా లేదా అని నిర్ధారించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ భారత దేశంలో ఎనికల నిర్వహణ కు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అత్యంత సురక్షితమైనవని తెలిపారు. వీటికి ఇతరత్రా ఎలాంటి డివైజ్‌తో కానీ నెట్వర్క్ తో కానీ అనుసంధానం చేసేందుకు వీలు లేనివని తెలిపారు. ఓటరు తమ ఓటును ఏ గుర్తు పై నొక్కుతారో అదే గుర్తుకు తన ఓటు నమోదు అవుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రపంచంలో వీటి పనితీరును ఎవరు తప్పుగా నిరూపించలేదని తెలిపారు. నేటి నుండి కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 10లో ఈవియం, వివిప్యాట్‌ల ప్రదర్శన ఉంటుందని ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎవరైనా సరే ప్రదర్శన కేంద్రంలో నమూనా ఓటింగ్‌ను వేసి పనితీరును పరిశీలించుకోవచ్చని తెలియజేశారు. అంతకు ముందు కలెక్టరేట్‌లోని

2లో



# పేట కొడంగల్ ఎత్తిపోతల చేపట్టాలి

## - మంత్రి ఉత్తమ్‌కు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల వినతి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ డా బిఆర్ అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఉమ్మడి ఎమ్మెల్యే లు పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. కొడంగల్ ,నారాయణ పేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు నారాయణ పేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో నెం.69 ని అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (23-05-2014) న అనుమతినిచ్చింది అయితే ఇట్టి ఇరిగేషన్ ప్రాజెక్టుకు అన్నివిధాలా అనుమతులు ఉన్న గత అసమర్ధ తెరాస ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఇట్టి ఎత్తి పోతల పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని సాగునీరు,ఆయకట్టు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వంశీ చంద్ రెడ్డి ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,నారాయణపేట ఎమ్మెల్యే ఫర్నిక, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,

మిగతా 2లో

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## - పార్లమెంటు ఎన్నికల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేసుకోవడం జరిగిందన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తారని భావించాం

మిగతా 2లో

# కల్వకుర్తి పట్టణాన్ని ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతా

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణాన్ని ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి 75 లక్షల గత ఎమ్మెల్సీ నిధులతో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు, అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో చెత్త సేకరించే 5 సీఎన్జీ ఆటోలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని హంగులతో పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు, కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు లక్ష్మీ రామ్ రెడ్డి, ఎజాస్, విజయలక్ష్మి, శ్రీశైలం, భోజిరెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల రాములు, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, గోపాల్, షాన్ వాజ్ ఖాన్, సురేందర్ రెడ్డి, శేఖర్, సతీష్, సైదులు, సంతు యాదవ్, రామకృష్ణ, మక్బూల్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, రమ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో

# పలు అభివృద్ధి పనులకు పూజ, ప్రారంభోత్సవం



**మరికల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మొట్టమొదటిది ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను నారాయణపేట జిల్ల మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో నిర్మించడం జరిగిందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో ఎంపీ లాండ్స్ నుంచి 50 లక్షల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను మక్తల్, నారాయణపేట శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణికరెడ్డి, గ్రామ సర్పంచ్ లతో కలిసి ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను కన్మనూర్ గ్రామంలో నిర్మించడం జరిగిందని అన్నారు. ఆయుర్వేదంలో అన్ని రోగాలకు నయం చేయడానికి అన్ని మందులు దొరుకుతాయని తెలిపారు. పక్షపాతం, గుండె జబ్బు, క్యాన్సర్ ఇలా రకరకాల వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆయుర్వేదిక్ లో మంచి మందులు దొరుకుతాయని తెలిపారు. వెంకటాపురం గ్రామంలో 20

మిగతా 2లో

# బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

## - 28వార్డ్ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రోడ్డు విస్తీర్ణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని 28వార్డ్ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు ఆవార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వున్న పంచాయితీరాజ్ కార్యాలయం నుండి %ఎణఖీజ% బ్యాంక్ %రూవీ% వరకు రోడ్డు వెడల్పులో 10 ఫీట్లు, 15 ఫీట్లు, 40 ఫీట్లు పోయిన వాళ్ళు మొత్తం 50 మంది వున్నారని, వీరిలో అధిక మొత్తంలో సుమారు 40 లక్షలు రూపాయిలు విలువ నష్టపోయిన వారు కొంతమంది, 10, 15 లక్షలు నష్టపోయనవారు కొంతమంది, అధికంగా నష్టపోయిన వారికి ప్లాటు, తక్కువ మొత్తంలో నష్టపోయిన వారికి డబుల్ బెడ్రూమ్ లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్, బీఆర్ఎస్ జిల్లా రాజకీయ శిక్షణ కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్ , 28 వ వార్డు కౌన్సిలర్ మంజుల, బీఆర్ఎస్ పట్టణ నాయకులు గోపాల్ యాదవ్, రోడ్ వెడల్పు బాధితులు పాల్గొన్నారు.

# పరీక్ష పై చర్చ నరేంద్ర మోడీ ఉపన్యాసం



**మహబూబ్నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష పై చర్చ 2024 కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా ఏనుగొండ కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విద్యాలయ ప్రిన్సిపల్ సురేందర్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులతో కాకుండా తమతో తాము పోటీ పడాలని సూచించారు. నిజజీవితంలో పోటీ సవాళ్లు వంటివి సాధారణమే అని వాటిని దాటుకొని ముందుకు సాగాలని చెప్పారు విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని అన్నారు .ఇతర విద్యార్థులతో పోటీపడి ఒత్తిడిని పెంచుకోకూడదని అన్నారు .విద్యార్థుల దేశ భవిష్యత్తు నిర్మాతలు అనే భవిష్యత్తు మీదే అని అన్నారు విద్యార్థులు ఒత్తిడిని జయించి మనసును ఉల్లాసంగా ఉంచుకుంటూ పరీక్షలు రాసి విజయం సాధించాలని ప్రధాని కోరారు .ఈ సందర్భంగా ప్రధానమంత్రి విద్యార్థులు ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు .ఈ కార్యక్రమానికి కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రొజెక్టర్ స్క్రీన్ లైవ్ ద్వారా వీక్షించారు.

# ఈవీఎంలు సురక్షితమైనవి

(మొదటి పేజీ తరువాయి)

ఈవీయం గోదాం నుండి ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శన కొరకు ఈవియం, వివిప్యాట్ లను తీసుకున్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, ప్రజాప్రతినిధులు బి.జే.పి నుండి డి. ప్రవీణ్, సి.పి.యం నుండి పరమేశ్వర్, సి.పి.ఐ రమేష్, బి.ఆర్.ఎస్ నుండి గట్టు యాదవ్, బి.ఎస్.పి నుండి జి. ఎల్లస్వామి, ఎం.ఐ.యం నుండి ఎం.ఎ. రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేట కొడంగల్ ఎత్తిపోతల చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీమాజీ జిల్లా అధ్యక్షులు శివకుమార్ రెడ్డి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా... పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపడుతా మని హామీ ఇచ్చామని, వెంటనే చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందిం చిన మంత్రి, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు పూజ, ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనముకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలవతమ్మ. ఉప సర్పంచ్ వీరేష్ కుమార్. ఆయుర్వేదిక్ అదనపు సంచాలకులు వసంతరావు, అదనపు సంచాలకులు హెూమియోపతి డాక్టర్ పరమేశ్వర్ నాయక్, లింగరాజు ఆర్ డిడి హేమలత, జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి రఘు కుమార్, కన్మనూర్ ఆసుపత్రి డాక్టర్ మహేందర్, రాజేందర్, ఫార్మసిస్టులు రుక్మిణీదేవి, గణేష్, మండల కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి . మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెలగంది వీరన్న. తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పల్లెల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు, మంచినీటి శుద్ధ కేంద్రాన్ని జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వప్న లింగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామపంచాయతీలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు వంద రోజుల్లో పూర్తిగా అమలయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు, ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎవరు నిరుత్సవ పడాల్సిన అవసరం లేదన్నారు, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ అని ప్రతి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నాయకులు లింగారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, సురేందర్ రెడ్డి, శేఖర్, గోపాల్, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఎంపీడీవో ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సాదాసీదగా సిసి కుంట మండల సభ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రతి మూడు నెలలకు ఒక మారు జరిగే మండల సర్వసభ్య సమావేశం సోమవారం సాదాసీదాగా జరిగింది.మండల మహిళా సమాఖ్య సమావేశ హాల్లో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మండల సభ ప్రారంభమైంది.ఈ మండల సభకు వివిధ శాఖల అధికారులు తమ ఎజెండాలతో సభకు హాజరయ్యారు.మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్ తమ ఎజెండా చదివి వినిపిస్తుండగా ఉంద్యాల ఎంపిటిసి నెల్సన్ అడ్డు తగిలి గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల భవనం అసంపూర్తిగా ఉందని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నేటికీ పూర్తి కాలేదని వేరే కాంట్రాక్టర్ ను పని అప్పజెప్పాలని విద్యాధికారిని నిలదీశారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు ఏ బ్యాంకు ఖాతాలో వేస్తున్నారో తెలియక కొందరు కూలీలు ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారని దీనిపై ఏపీఓ దృష్టి సారించాలని విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సూచించారు.అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూలీలకు అవగాహన కల్పిస్తామని ఏపీఓ నవీన్ కుమార్ సభలో తెలిపారు.మిషన్ భగీరథ పథకం కింద ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని ఈ వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రఘు సభలో తెలిపారు. రామన్ పాడ్ పంపింగ్ నుంచి కాకుండా బుగ్గపల్లి నుంచి ఫిల్టర్ చేసిన స్వచ్ఛమైన నీరును సరఫరా చేస్తున్నామని ఇప్పటికీ గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని తాగడం లేదని త్వరలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.గ్రామాలలో చేతిపంపులు రిపేర్లు చేయించాలని దమగ్నాపూర్ గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి సభ దృష్టికి తీసుకురాగా త్వరలో చేతుపంపుల రిపేరు గాను ప్రైవేటుగా మెకానిక్ ను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.మిషన్ కాకతీయ కింద గొలుసుకట్టు కాలువల లో ప్రభుత్వం నిర్దేశించిన స్థలంలో స్లూయిస్ నిర్మించాలని అలా కాకుండా ఒక రైతుకు లబ్ధి చేకూర్చేలా కాలువలకు అడ్డుగా చెక్ డ్యామ్ నిర్మించడం వల్ల చాలామంది రైతులు నష్టపోతారని సభలో ప్రజాప్రతినిధులు మిషన్ కాకతీయ అధికారిని నిలదీశారు.గొలుసుకట్టు కాలువల కు అనుకుని ఉన్న ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేయాలా పనులు జరగాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు.మండల సర్వసభ్య సమావేశం సదాసీదాగా ప్రశాంతంగా జరిగింది.జనవరి 31 తో సర్పంచుల పదవీకాలం ముగియనుండగా సర్పంచులకు చివరి మండల సభ నిలిచింది.అనంతరం ప్రతి గ్రామ సర్పంచ్ తాము అధికారం చేపట్టిన నాటి నుంచి అనుభవాలను సభలో వెల్లడించారు.ఈ మండల సభలో జడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము,కోఆప్షన్ మహమూద్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి దేవరకద్ర,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

(మొదటి పేజీ తరువాయి)



అనుకున్నంత స్థానాలు రాకపోవడం వల్ల స్వల్ప మెజార్టీ తో కొన్నిచోట్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి కావడం జరిగిందన్నారు. గద్వాలలో నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. త్వరలో పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడీలా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా త్వరలో జరిగే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. 60 ఏళ్ల పాటు సాధ్యం కాని అభివృద్ధి కేసీఆర్ పాలనలో సాధ్యం చేసి ప్రజలకు అందించారని గర్వంగా చెప్పారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అద్భుతమైన అభివృద్ధికి ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా చేశారన్నారు. ప్రజలకు నాయకులకు మధ్య సమన్వయం లోపించడం వల్ల బిఆర్ఎస్ పార్టీ అధికారం కూలిపోయినదన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి పార్లమెంటుకు పంపించి మన ప్రాంత అభివృద్ధిని కృషి చేసే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి,మనోరమ్మ, జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు వీరన్న, వైస్ చైర్మన్ బాబర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, చెన్నయ్య , పటేల్ ప్రభాకర్ రెడ్డి, జంబు రామన్ గౌడు, కోడిగుడ్ల సలాం, మధుసూదన్ రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేష్, అన్ని మండల %ఒ% టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, రాముడు, డి.ఆర్ విజయ్ ,రామకృష్ణ రెడ్డి, ఉరుకుందు, వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి, సీతారాం రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, శేషం పల్లి నర్సింహులు, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, అజయ్ , చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, డిఆర్ శ్రీధర్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, భీమ్‌రెడ్డి, అన్ని మండల యూత్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, మహిళలు, నాయకులు ,కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.


# బహిరంగ ప్రకటన

**తేది: 29-01-2024**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు అయిన జి.పావణి భర్త శివశంకర్ నివాసము ఇంటి నెం.2-81, దొడ్డలోనిపల్లి, కోయనగర్, మహబూబ్‌నగర్ స్థానికము క్రింద కనబరచిన ఆస్తిపై ఋణము పొందులకు జె.యం. హౌజింగ్ ఫైనాన్స్, మహబూబ్‌నగర్ శాఖ వారిని సంప్రదించినారు. కాని సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజులను పరిశీలించగా, తేది: 01-09-1995 నాడు రిజిస్ట్రర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.2216/1995, తేది: 10-01-2024 మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ నుండి ఏనుగొండ ఆటోలో వెళుతుండగా పైనా ఒరిజినల్ దస్తావేజులు పోగొట్టుకుపోయినవి. రూరల్ పోలీస్ స్టేషన్, మహబూబ్‌నగర్ వారు మిస్సింగ్ దస్తావేజు ధృవీకరణ పత్రము జారీ చేసినారు. తరువాత సదరు దస్తావేజు యొక్క ధృవ పత్రము పొందడం జరిగింది. హౌజింగ్ ఫైనాన్స్ వారు సర్టిఫైడ్ కాపిని ఒప్పుకొని ఋణ మంజూరు చేయుటకు ఒప్పుకున్నారు. ఒట్టి విషయంలో ఏ వ్యక్తులకైన, సంస్థలకైనా ఏవేని అభ్యంతరాలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (07) ఏడు దినములలో ఈ క్రింది తెలిపిన న్యాయవాదికి తెలియజేయగలరు. లేని యెడల సదరు ఆస్తిని తాకట్టు పెట్టుకొని హౌసింగ్ ఫైనాన్స్ వారు ఎవరికి ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరాలను లేవని భావించి, ఋణమంజూరి ప్రక్రియను కొనసాగించెదరు. తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరాలను, ఆక్షేపణలను చెల్లనేరవు, ఆస్తిషెడ్యూలు: - రిజిస్ట్రేషన్ జిల్లా, సబ్ జిల్లా మహబూబ్‌నగర్ మండలం, దొడ్డలోనిపల్లి గ్రామ పంచాయితి, దొడ్డలోనిపల్లి హామ్లెట్ ఆఫ్ బోయపల్లి గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.155/అ, లో గల్గియున్న ప్లాటు వైవాల్యము 71.11 చ॥గజములు, కొలతలు (32×20) పరియగు 59.45 చ॥మీటర్లు, ఇందుకు హద్దులు: తూర్పు: మల్లేష్‌గారి ప్లాటు, పడమర: జమ్మన్నగారి ప్లాటు, ఉత్తరం: 15.0 ఫీట్ల రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాటు అని తెలియపరచనైనది.

**Sd/- VIJAY KUMAR KULKARNI**
**B.A., LL.B.,**
**Panal Advocate, Mahabubnagar**
**Cell: 9440635356**

# పట్టణని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్



**కోస్గి, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకుమిత్తల్ అన్నారు. సోమవారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని అదుపు కలెక్టర్ పరిశీలించారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ తో సమీక్షించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కమిషనర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్‌గా కమతం శ్రీనివాస్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** ఉమ్మడి గండీడ్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా కమతం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.కోర్టు ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం సహకార సంఘం చైర్మన్ పదవిని కొనసాగించేందుకు ఆదేశించడంతో జాయింట్ రిజిస్టర్ జిల్లా సహకార అధికారి కమతం శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు దశరథ్ గౌడ్, బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,గండీడ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కేఎం. నారాయణ, సీఈవో ఆశన్న, మాజీ ఎంపీపీ శాంతి, అనంత లక్ష్మారెడ్డి, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆసిరెడ్డి, బోయిని గోపాల్, పాల్గుణ నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ నాయక్, లక్ష్మారెడ్డి, భగవంతు రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాఘవేందర్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కోయిలకొండ మండలానికి నూతన ఎస్సై రాఘవేందర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ ,ప్రజలకు ఏ సమస్య వచ్చినా మధ్యవర్తులను నమ్మకుండా ప్రజలకు న్యాయం చేకూర్చాలని తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు అంకిళ్ల నర్సింలు గౌడ్, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున్ గౌడు, కతల్ ఉషన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండన్న ను సన్మనించిన రైతు సంఘం నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్పకు పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా దాసరి కొండప్పని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నర్సిహ్మ నాయకులు మోగులయ్య, వెంకటేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు.బుర్ర వీణ వాయించడం లో ప్రవీణ్యం సంపాదించి ,దాసరి కొండప్ప ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి కర్ణాటక బార్డర్ లో మారుమూల మండల కేంద్రం అయినా మన దామర గిద్దా మండల కేంద్రంకు చెందిన వారు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ కళలను ప్రత్సహించి గుర్తింపును ఇవ్వాలని కోరారు. కొండప్ప కు తగిన గౌరవం కల్పించి ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని నర్సిహ్మ, మొగులయ్య, వెంకటేశ్ గౌడ్ కోరారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** అమరచింత మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు %వా%.అజయ్. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు %దీ%. వెంకటేష్‌లు మాట్లాడుతూ1997లో అమరచింతలోని దుంపాయి కుంటలో ప్లాట్లు పంపిణీ చేశారని 27 ఏళ్లు అవుతున్న పొజిషన్ చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత రెండు సంవత్సరాల నుంచి అదే స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఎమ్మెల్యే తహాసిల్దార్. లు స్పందించి వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గతంలో కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు తీసుకున్న రెవెన్యూ అధికారులు ఇంటింటా తిరిగి సర్వే చేసి జాబితా తయారు చేసిన క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చిందనే కారణంతో పట్టాల పంపిణీ వాయిదా వేశారని ఇప్పటికైనా వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఈ నెలలో పార్లమెంట్ ఎన్నికలకు కూడ.కొడువచ్చే అవకాశం ఉన్నందున అంతకుముందే పట్టాలు పంపిణీ చేసి ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు.డివై ఎఫ్ ఐ జిల్లా నాయకులు టి. రాఘవేంద్ర..వసంత శాంత.మాణిక్యమ్మ. మహిమూద తిరుమల శీను. మార్తమ్మ. తిరుమల కురుమన్న. ప్రేమమ్మ. శాంసన్.బాలకృష్ణ . బొగ్గు రఘు. సాగర్. జానకి రాములు. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - నర్వ ఎస్సై సిహెచ్ కుర్మయ్య



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పోలీసు కళాబృందం వారి ఆధ్వర్యంలో బల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళల పై వేధింపులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సిహెచ్ కుర్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడం వల్ల నాలెడ్జ్ పెరుగుతుందని, విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువ సమయం వృధా చేసుకోవడం జరుగుతుందని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని కావున సెల్ఫోన్లకి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, దయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# అయిజ విద్యుత్ అధికారుల పర్యటన పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు మాస్టర్ శిక్షావలి చారి



**అయిజ మేజర్‌న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావల్లి ఆచారి సంపత్ కుమార్ ద్వారా పై అధికారులకు తెలుపగా సోమవారం మున్సిపాలిటీలోని ఏ క్లాస్ పురం గ్రామ దారిలో ఉన్న బీసీ కాలనీకి ఒక ట్రాన్స్ఫార్మర్ కొత్త లైన్ వేయడానికి జిల్లా అధికారి ఏడి గోవింద్ వచ్చి పరిశీలించడం జరిగింది. ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని 19వ వార్డు నందు గల ప్రధాన రహదారిపై ఉన్న పది ఇనుప కరెంటు స్తంభాలు మద్ది గుంత ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా తొలగించి కొత్త కాంక్రీట్ పిల్లర్స్ వేసి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందిగా ఉండదని వచ్చిన అధికారులకు శిక్షావల్లి తెలిపారు. ఈమధ్య భరత నగర్ లోని ఎనిమిదో వార్డు నందు లో వోల్టేజ్ కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లోగోల్డ్ సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు ఈ సందర్భంగా అధికారులు అన్ని సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని మాస్టర్ షేక్షావలికి తెలిపారు.

# సూచిక బోర్డును ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద యూత్ సభ్యులు



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణ పరిధిలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తను ( నాగుల దీన్నె వంతెన పూర్తయిన సందర్భంగా నాగులదిన్నెకు వెళ్లే సూచిక బోర్డును ఏర్పాటు చేయండి అధికారులారా) గమనించిన స్వామి వివేకానంద యూత్ అయిజ సభ్యులు సోమవారం రోజున ఐజపట్టణమునందు మేడికొండ చౌరస్తాలో సూచిక బోర్డును ఏర్పాటు చేశారు ఈ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సందర్భంగా స్వామి వివేకానంద సభ్యులు మాట్లాడుతూ ప్రతిసారి అధికారులు ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం లేదని మానవత్వం సహృదయం ఉన్న ఎవరైనా ముందుకొచ్చి ప్రజలకు సహాయం అందించొచ్చని చెప్పుకొచ్చారు. ఈ ఘటనను ఆసక్తిగా గమనించిన ప్రజలు స్వామి వివేకానంద యూత్ సభ్యులను అభినందించారు. ఈ సూచిక బోర్డు మంత్రాలయం నాగులదిన్నె ఎమ్మిగనూరు ఆదోని బళ్లారి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు చౌరస్తాలో దిక్సుచి బోర్డు లేక ఇంతవరకు ఇబ్బంది పడిన వారికి చాలా ఊరట కలిగిస్తుందని ప్రజలు ఆనందంను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సభ్యులు ఉన్నారు.

# కొమిరెడ్డిపల్లిలో గ్రామ బూత్ కమిటీ ఎన్నిక



**మూసాపేట మేజర్ న్యూస్ :** మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ మండల యూత్ అధ్యక్షులు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ యూత్ కమిటిలు ఏర్పరిచి భూత అధ్యక్షులు ఎన్నుకున్నారు 59వ బూత్ యూత్ ప్రెసిడెంట్ గా బగ్గి లక్ష్మణ్ 60వ బూత్ యూత్ ప్రెసిడెంట్ గా బోయ వెంకటేష్ ను భూత అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా బూత్ యూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం యువత రాజకీయాల్లో ముందుకు రావాలని బూత్ అధ్యక్షులుగా యువలకులను ఎన్నుకొని రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బగ్గి బాలరాజు సినియర్ నాయకులు నిరంజన్ బూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



ఉండవెల్లి మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం మండల ఎస్సై బాలరాజు చేతుల మీదుగా సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు సేవ చేయడంలో ముందున్న పత్రిక సూర్య దినపత్రిక అని, పోటీ తత్వంలో కొనసాగడం సూర్య దినపత్రిక యజమానానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వి సుధాకర్ రెడ్డీ, బి మహేందర్, సూర్య రిపోర్టర్ అబ్దుల్ నబి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్కీయోజన సబ్కా వికాస్ యాక్షన్ ప్లాన్ తయారు చేయండి : ఎంపీపి సుదర్శన్



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** సబ్కీయోజన సబ్కావికాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపి బరిగెల సుదర్శన్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 శాఖల నుండి పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని వారు అన్నారు అందులో ప్రయారీటి ప్రకారం నిధులు మంజూరు కావడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సాయి లక్ష్మి,ఎంపీవో అనురాధ, డీటి. ఏవో సిద్దార్థ, ఎంఇఓ మంజుల దేవి,వెటర్నరీ డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త చెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి - మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు 7వ వార్డు టీచర్స్‌కాలనీ, దేవనగర్, చౌరస్తా తదితర ఏరియాలలో సోమవారము వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మితో కలిసి మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేవనగర్ ఏరియాలో రోడ్లపై పెరిగిన కంపచెట్లను డోజర్‌తో తొలగించి రోడ్డును చదును చేయించారు. వార్డులో పారిశుద్య పనులు సక్రమంగా చేయడం లేదని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికోసారి కచ్చితంగా వార్డులో శానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. వీధి లైట్ల కోసం స్తంభాల ఏర్పాటుపై ఎలక్ట్రీకల్ ఇంజనీర్ తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని వార్డు ప్రజలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, జవాన్లు, ఎలక్ట్రీకల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాన్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియం, చదువుతున్న విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన స్కాన్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రపంచంలో టెక్నాలజీ మారుతున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందువల్ల ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా స్కానింగ్ పాఠ్య పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఫోన్ ద్వారా స్మార్ట్ ఫోన్ ద్వారా విద్యార్థులు తమ సబ్జెక్టులను స్కాన్ చేసినట్లయితే అందులో పూర్తి వివరాలు సమకూర్చడం జరిగిందన్నారు, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఇంటిదగ్గర స్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేయడంతో పాఠ్యాంశం తెలుసుకోవచ్చని ఆలోచనతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకుర్చరని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జహంగీర్,మాజీ ఉప సర్పంచ్ అల్లాజి ,వార్డు సభ్యులు వెంకటయ్య, బండి సుదర్శన్, సుల్తాన్.కో ఆప్షన్ బాలస్వామి, శ్రీను, యేశ్వంత్, కళ్యాణ్, వినోద్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,హాసన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నాణ్యత మరచిన కాంట్రాక్టర్

**- పాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో నాసిరకంగా సిసి రోడ్డు పనులు - సిసి రోడ్డు ప్రారంభం కాకముందే క్రాకులు**

**- అధికారుల అండదండలతో నాసిరకం పనులు**





**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆయన ఓ బడా కాంట్రాక్టర్ దానికి తోడు మండల నాయకుల అండదండలు అధికారుల మద్దతు ఉండడంతో ఆ కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా పనులు నిర్వహిస్తుంటాడని కొందరు విమర్శిస్తున్నారు మండల పరిధిలోని పాలెం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భారీ నిధులతో సిసి రోడ్ల పనుల నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించారు దీంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ అండదండలు అధికారుల మద్దతు ఉన్న కాంట్రాక్టర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డును నాసిరకంగా కేవలం డస్ట్ నాసిరకం సిమెంటుతోనే నిర్మాణం పూర్తి చేశాడని కొందరు విమర్శిస్తున్నారు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి పది రోజులు కాకముందే క్రాకులు ఏర్పడ్డాయని నిత్యం వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు జరిగించే ఆర్టీసీ బస్టాండ్ లో సిసి రోడ్డు నాలుగు రోజులకే నాశనం కావడం ఖాయమని కొందరు నిపుణులు అంటున్నారు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి కట్టలు ఏర్పాటు చేశారు కానీ సిసి రోడ్డు క్లియరింగ్ కోసం నీళ్లు మాత్రం పోయడం లేదు అదే విధంగా దాదాపు 8 ఇంచుల మందం ఉండాల్సిన సిసి రోడ్డు ఆరు ఇంచులకే పరిమితం చేశారు దగ్గర ఉండి పర్యవేక్షించవలసిన అధికారులు సైతం కాంట్రాక్టర్కు మద్దతు పలికి సిసి రోడ్డు పనులు ఏ విధంగా చేసినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని కొందరు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నాసిరకంగా నిర్మించిన సిసి రోడ్లు క్వాలిటీ కంట్రోల్ బోర్డుతో పరీక్షలు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## న్యాయవాదిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి

**- న్యాయవాద వృత్తిని అవమాన పరుస్తూ ప్రవర్తించిన ఎస్సై సీఐలపై చర్యలు తీసుకోవాలి**

**- నాగర్ కర్నూల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు**



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కోర్టులో న్యాయ వాద వృత్తిని నిర్వహిస్తూన్న రామకృష్ణ యాదవ్ అనే న్యాయవాదిపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు వివరాల్లోకి వెళితే రామకృష్ణ యాదవ్ అనే న్యాయవాదికి సంబంధించిన సొంత భూమి విషయంలో పొరుగు భూమి వారు న్యాయవాదిపై దాడికి పూనుకున్నారు ఈ దాడిలో న్యాయవాది రామకృష్ణకు చేయి విరిగింది దీనిపై ఆయన నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా అక్కడ ఉన్న సిఐ మరియు ఎస్సైలు ఆయనపై దురుసుగా ప్రవర్తిస్తూ న్యాయవాద వృత్తిని కించపరుస్తూ అవమానించారని ఈ విషయంపై బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీకి ఫిర్యాదు చేయాలని వెల్లగాఎస్పీ అందుబాటులో లేనందున ఏఎస్పీకి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు న్యాయవాదిపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా న్యాయవాద వృత్తిని అవమానపరిచిన సీఐ మరియు ఎస్ఐ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో వారు కోరారు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఏ. పర్వత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి స్వామినాథన్ ,సీనియర్ న్యాయవాదులు రాధాకృష్ణ అహ్మద్ అలీ ,బాబు పియర్స్ ,దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, బంగారయ్య, రాంబాబు, తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తాహసిల్దార్లను ఆదేశించారు. ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కోసం ఫామ్ 6,7,8 ల ద్వారా అందిన దరఖాస్తుల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కె సీతారామారావులతో కలిసి తాహసిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల బిఎల్ఓల వారీగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తు ఫారాలు పరిశీలించి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తాహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానుందని తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు తాహసిల్దార్లు దరఖాస్తు ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో చేరేలా చూడాలన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఆర్డీవోలు, తాహసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫారం 6 ద్వారా వచ్చిన 5796 దరఖాస్తులు, ఫారం 7 ద్వారా వచ్చిన 3687 దరఖాస్తులు ఫారం 8 ద్వారా వచ్చిన 2987 దరఖాస్తులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటినన్నిటిని రానున్న రెండు రోజుల్లో పరిశీలించి పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి ఓటర్ల సవరణ పరిశీలన అధికారి రోల్ అబ్జర్వర్ పర్యటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధించిన పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తహసిల్దార్లను హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు అత్యంత పకడ్బందీగా జరుగుతాయని అధికారులు కూడా అంతే జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. తాహసిల్దార్ లాగిన్ లో ఉండే ధరణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. బినామీ పేర్లతో కొనసాగే రేషన్ షాపుల వివరాలను, నూతన రేషన్ షాపులకు నమోదు చేసుకున్న దరఖాస్తుల వెంటనే అందించాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కె సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండల, గ్రామ, కమిటీల ఎన్నిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకుంట్ల మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడానికి మరియు రానున్న పార్లమెంట్ ఎన్నికలులో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్‌కార్యకర్తలను నాయకులను, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి లను,గౌరవ సలహాదారులను, కోశాధికారులను, కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ప్రభు, ఉపాధ్యక్షులుగా కావలి మహేష్, బీసీ సెల్ అధ్యక్షులుగా కనుమనూర్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా బేరి నాగన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి నజీర్ ,ఉపాధ్యక్షులుగా వలియోద్దీన్, కౌకుంట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రాకేష్ సాగర్, ఉపాధ్యక్షులుగా రమేష్ యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉప్పరి రవిసాగర్, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్‌గా పి రాఘవేందర్ యాదవ్, కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కౌకుంట్ల మండల బీసీ అధ్యక్షులు ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాంకు అభినందనలు తెలిపిన జిటీజేఎస్ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కోదండ రాంకు శాసనమండలిలో ఎమ్మెల్సీ దక్కినందుకు తెలం గాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లాఆలూరు ప్రకాష్ గౌడ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం చిన్నో నిపల్లి భూ నిర్వాసితుల సమస్యకోదండరాం సార్ దృష్టికి తీసుకురావడం జరిగింది కోదండరాం సార్ అందుకు స్పందించి ఈ విషయం సుదీర్ఘంగా చర్చించి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు చిన్నంపల్లి భూ నిర్వాసితులు గోపాల్, రావురామచంద్ర గౌడ్, పాల్గొన్నారు.

## సబ్ఇన్స్ పెక్టర్‌ను సన్మాంచిన ఉలిగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ ఐ వసంత ను సోమవారం ఉలిగుండం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాధవరెడ్డి గడ్డం మహేష్ పులా బోకేతో శాలువాతో ఎస్సై నీ సన్మానించరు.

## శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయంలో సంకటహర చతుర్థి గణపతి అబిషేకం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వర దత్త దేవస్థానంలో శివపార్వతుల తనయుడు మహాగణపతికి సోమవారం సంకటహర చతుర్థి సందర్భంగా పంచామృతాలతో అభిషేకం, పుష్పాలంకరణ ,ధూపదీప నైవేద్యాలు సమర్పించి మహా మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందచేశారు. అభిషేకం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో కుమ్మరి లక్ష్మి శివన్న గార్ల ఇంట్లో శ్రీశైల ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈపూజ కార్యక్రమం గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు భిక్షా, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల, పుట్టపల్లి, రాజోలి, ఇస్రాంపల్లి, వెంకటగిరి, పేరూరు, రాచాల, వివిధ గురుస్వాములు పాల్గొన్నారు, గురుస్వాములకు కండవలతో సన్మానించారు.

## రేవల్లిలో తెలంగాణ డప్పు కళాకారుల సంఘం కమిటీ ఎన్నిక



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రం రేవల్లిలో సోమవారం డప్పు కళాకారుల అందరితో కలిసి మండల ఇంచార్జ్ మన్యం ఆధ్వర్యంలో తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రేవల్లి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులు పరమేష్, ఉపాధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శిగా సింగోటం, సహాయ కార్యదర్శిగా కురుమయ్య, కోశాధికారిగా కురుమూర్తి, సలహాదారులుగా పరుశరాములు, రాములు, కార్యవర్గ సభ్యులుగా శేఖరు, బుచ్చన్న, రాములు, బంగారయ్య, విజయ్, మల్లేష్ ,మోగులాలు, పెద్ద రాములు వీరంతా గ్రామంలో ఉన్న తెలంగాణ డప్పు కళాకారుల సంఘం అభివృద్ధికి పాటుపడతామని సంఘంలో చేరినట్లు వారు తెలిపారు.

# సర్పంచులను సన్మానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే





**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో 2019 నుండి 2024 వరకు సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గద్వాలలో బిఆర్ఎస్ సర్పంచులకు ఈ నెల 31 నాటికి ఐదు సంవత్సరాలు సర్పంచి పదవి కాలం పూర్తి అయ్యే సందర్భంలో సర్పంచులకు గద్వాల ఎమ్మెల్యే, మాజీ మంత్రి శాలువా కప్పి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు. జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రిలను గజమాలతో సర్పంచులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి, జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు మనోరమ్మ, ప్రతాప్ గౌడ్ విజయ్, రాజారెడ్డి, జెడ్పిటిసి లు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి బాసు శ్యామల, ప్రభాకర్ రెడ్డి,రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణనాయుడు వీరన్న, వైస్ చైర్మన్ బాబర్, రాష్ట్ర మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, జంబు రామన్ గౌడు, చెన్నయ్య, కోడిగుడ్ల సలాం మధుసూదన్ రెడ్డి, చక్రధర్ రావు, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షులు, అశోక్ రెడ్డి, హనుమంతు నాయుడు, రఘు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్స్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో డైరెక్టర్స్, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు, స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

### - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పెండింగ్ మెస్ ఛార్జీలు, స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలు సంబంధించిన మెస్ బిల్లులు సమారు 6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేయలేదు, గత ప్రభుత్వంకు అనేక సందర్భాల్లో విడుదల చేయాలని కోరిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని, వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హస్టల్స్ నడుపుతున్నారని, దీనివల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ చిన్నంబావి, అమరచింత, మదనాపురం, రేవల్లి మండలాల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. పెబ్బేరు డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి నాయకులు మల్లేష్,మహేష్,నందు,సాయి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి : కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**లింగాల, మేజర్ న్యూస్:** డిసిసి అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడి శాసనసభ్యులుగా రెండవసారి గెలిచిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పిస్తూ మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రఘుపతి రాథోడ్, కావేటి విష్ణు డిమాండ్ చేశారు. సోమవారం లింగాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ కు ప్రాణం పోసిన వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం న్యాయమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో అచ్చంపేట చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో బిఆర్ఎస్ ప్రత్యర్థి గువ్వల బాలరాజు పై 49,346 ఓట్ల అత్యధిక మెజార్టీ సాధించడంతో పాటు ప్రస్తుత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజార్టీ ఇదే కావడం వంశీకృష్ణ పనితనానికి నిదర్శనమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గత 19 సంవత్సరాలుగా కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం జెడ్పీ చైర్మెన్ పదవికి ఆశ చూపిన నిస్వార్థంగా పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన పనిచేస్తూ వచ్చారని గుర్తుచేశారు. వంశీకృష్ణకు అన్నారు. నల్లమల ముద్దుబిడ్డకు మంత్రి పదవి ఇస్తే అచ్చంపేట ప్రాంతం అభివృద్ధితో పాటు సంక్షేమ రంగంలో ముందుంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ డిసిసి ప్రెసిడెంట్‌గా ఉంటూ నాలుగు నియో జకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ కృషి ఎంతో దాగి ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాలేటి బాల నారాయణ, సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులను సన్మానించిన ఎంపీపీ సేనాపతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులను వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈనెల చివరలో సర్పంచుల పదవులు ముగియ నుండడంతో అన్ని గ్రామాల సర్పంచులను అందరినీ రేవల్లి మండల ఎంపిపి బంకల సేనాపతి అధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వారిలో ఆయా గ్రామాల సర్పంచులు, గౌతమి (రేవల్లి), జ్యోతి(నాగపూర్), లక్ష్మి(శానాయిపల్లి), ఇందిరా(చీర్కపల్లి), నరేందర్ రెడ్డి(తలుపునూరు), రమేష్(చెన్నారం), సునీల్(గొల్లపల్లి), గౌధ్యా నాయక్(పాత తాండ) లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఉన్న అందరి సర్పంచులు తను ఎంపీపీ పదవి చేపట్టినప్పటి నుంచి తనతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎంత సహకారం అందించారని, ఇప్పుడు వారి పదవి ముగింపు దశలో ఉన్నందు వలన సన్మానించడం జరిగిందని తెలిపారు. జడ్పిటిసి భీమయ్య, ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో లక్ష్మీ దేవి,ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్,ఎంపీఓ భవాని, మండల కోఆప్షన్ మెంబర్ ఖాజా,సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, ఎంపీటీసీలు శ్రీశైలం, కుర్మతి రెడ్డి, తోపాటు గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బిజెపిని ఓడిద్దాం : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యతంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ తమ కైవసం చేసుకునే ప్రయత్నం బిజెపి చేస్తున్నదని ఇటువంటి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే బిజెపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో ఉన్న బిజెపి తమ మాట వినని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ తమ ఆధీనంలోకి తీసుకుంటుందని అన్నారు తమ మాట వినని రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేయకపోవడం గవర్నర్ ద్వారా ఆ ప్రభుత్వాలను అస్థిరపరచడం జరుగుతుందని అన్నారు బిజెపి ప్రభుత్వం కులం పేరు మతం పేరా రాజకీయాలు చేస్తున్నదని అన్నారు కేంద్ర ప్రభుత్వ సంస్థలు అన్నింటిని ప్రైవేటు శక్తులకు అప్పజెప్తూ తమ పబ్బం గడుపుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శులకు సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,కే. గీత ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ ,బాల్ రెడ్డి, మల్లేష్, ఈశ్వర్ ,అశోక్, శివ వర్మ నరసింహ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
30 జనవరి 2024

## వేగం కన్నా ప్రాణం మిన్న - ఎస్సై సిహెచ్ కురుమయ్య



**నర్వ మేజర్ న్యూస్:** ఉరుకుల పరుగుల జీవితంలో వాహనా దారులు వేగానికి ఇచ్చిన ప్రాధాన్యతను తమా భద్రత కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై కురుమయ్య అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించడం వల్లే ప్రమాదాలను నివారించవచ్చని నియమాలను పాటించాలని లేదంటే భారీ మూల్యం చెల్లించుకో తప్పదన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, రాజు రెడ్డి, అనంత రెడ్డి పాల్గొన్నారు.

## పలు మండలాలకు విద్యుత్ అంతరాయం



**అయిజ మేజర్‌న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా లోని ఐజ పట్టణ పరిధిలోని రాయచూరు రోడ్డు మార్గంలో ఉన్న 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మంగళవారం రోజు, తేదీ : 30-01-2024 మధ్యాహ్నం 03:00 గంటల నుండి 05:30 గంటల వరకు (2:30 గంటలు) 132కేవీ బస్ పి.టి మరియు యార్డ్-మెయింటెనెన్సు సందర్భంగా సబ్టేషన్ లోని 132కేవీ బస్-బార్ మొత్తానికి, విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నందువల్ల, సబ్ స్టేషన్ నుండి వెళ్ళు ఏడు 33 కె.వి.ఫీడర్స్ ( ఐజ, వెంకటాపురం, టీటీ దొడ్డి, మద్దెలబండ, గట్టు, మిట్టదొడ్డి మరియు గొర్లఖాన్‌దొడ్డి) అన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎడియి, ఐజ, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ (ఎన్ గోవిందు) తెలిపారు. దీని వలన పైన తెల్పిన అన్ని 33 కె.వి. ఫీడర్ల పరిధిలో ఉన్న 33/11 కేవీ ఉప కేంద్రాలైన అయిజా మండలంలోని అయిజ ఓల్డ్, అయిజ ఐపిడిఎస్, వెంకటాపురం, ఉప్పల, ఉత్తనూరు, చిన్న తాండ్రపాడు %ఽ% టీటీ దొడ్డి, మల్దకల్ మండలంలోని మద్దెల బండ, తాటికుంట, %ఽ% నాగర్ దొడ్డి, గట్టు మండలంలోని గట్టు,ఆలూర్, గొర్లఖాన్ దొడ్డి, మిట్టదొడ్డి, మాచర్ల మరియు ఇందువాసి, రాజోలి మండలంలోని మాన్ దొడ్డి మరియు కే.టి. దొడ్డి మండలంలోని చింతలకుంట సబ్-స్టేషన్లకు విద్యుత్ అంతరాయం ఉండును. కావున రైతులు, విద్యుత్ వినియోగదారులు, రైతుసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ పైన తెల్పిన విద్యుత్ అంతరాయ మునకు సహకరించగలరని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## నిబంధనలు తప్పక పాటించాలి : యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటిం చాల్సి వుంటుందని లేదంటే జరిమానా తప్పదని మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి వాహనదారులకు సూచించారు. మక్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు నిర్వహించారు. చాలామంది వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా, హెల్మెట్ ధరించకుండా, మైనర్ డ్రైవింగ్ చేస్తూ, త్రిబుల్ రైడింగ్ చేస్తూ, రష్ డ్రైవింగ్ చేస్తూ, రోడ్డుపైన పార్కింగ్ చేస్తున్నవారికి పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ కేవలం వాహనదారులకు జరిమానాలు విధించడం పోలీసుల లక్ష్యం కాదని ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడము మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కీలకంగా పని చేయాలి : ఉపసర్పంచ్ లను సన్మానించిన నాయకులు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్** మదనాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయా గ్రామాల ఉపసర్పంచులను మండల ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాల అబివృద్ధి కోసం గత ఎన్ని కల్లో ప్రజలు బిఆర్ఎస్ నాయకులను ప్రజాప్రతినిధులుగా గెలిపించారని ఆయన అన్నారు.గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి స్థానిక సర్పంచులు, ఎంపిటీ సిలతో కలిసి అబివృద్దిలో ఎలా పంచుకున్నారో ముందు కూడా అలాగే ఉండాల ని,ప్రజల మధ్యలో ఉంటూ అభిమానాన్ని పొందాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కురుమూర్తి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రహిం,ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు మనివర్ధన్,ఆయా గ్రామాల ఉప సర్పం చులు రఘునాథ్ రెడ్డి,బుచ్చమ్మ, నరసింహచారి,అనిత,,పావని,పద్మ పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు కేటాయించాలి

### - బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని బిసి చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎనుగొండ మల్లేష్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతేడాది శాసనసభ ఎన్నికల్లోనూ బీసీ జనాభాకు అనుగుణంగా టికెట్లు ఇవ్వక పోవడం వల్ల యాదవులు తీవ్రంగా నష్టపోయారని ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో యాదవ్‌ల జనాభా అధికంగా ఉన్నప్పటికీ సీట్లు తక్కువగా కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల్లో యాదవ జనాభాకు అనుగుణంగాలోక సభ ఎన్నికల్లోలో సీట్లు కేటాయించకపోతే యాదవుల ఆగ్రహానికి గురి కాక తప్పదని గుర్తించాలన్నారు. ఇప్పటి కైన లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు అధిక స్థానాలు కేటాయించాలని ఆయన ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మద్దిగట్ల నివాసాలను అనుకుని ఉన్న బర్ల షెడ్డును తొలగించాలి : కెవిపిఎస్



**భూత్పూర్** మండలం మద్దిగట్ల గ్రామంలో దళితుల నివాసా లను ఆనుకుని నిర్మించిన బర్ల షెడ్లను వెంటనే తొలగించాల ని మద్దిగట్ల గ్రామ దళితులు కేవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ అధికారుల కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ మద్దిగట్ల గ్రామానికి చెందిన మల్ రెడ్డి అనే భూస్వామి దళిత కాలనీ పక్కన 20 ఎకరాల భూమిని కొని నివాస గృహాలకు ఆనుకుని బర్ల షెడ్డు నిర్మించాడని తెలిపారు. బర్ల షెడ్డులో 150 ఆవులను పెంచి పాల వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. బర్ల షెడ్డులోని పశువుల పేడ మూత్రం దళితుల కాలనీలోకి వదలడం వల్ల దుర్వాసన విరజల్లుతుందని అనారోగ్య పాలవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తక్షణమే షెడ్డును తొలగించాలని లేదంటే ఆందోళన చేస్తామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మద్దిగట్ల దళిత కాలనీ వాసులు కే రాములు నాగయ్య భాస్కర్ నరసింహ రాజు నాగరాజు పాల్గొన్నారు.

## పాలమూరు పార్లమెంటు అధికార ప్రతినిధిగా జహీర్ అక్తర్



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన జహీర్ అక్తర్ పాలమూరు పార్లమెంటు అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానులు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవాబ్ పేట మండలానికి చెందిన నాయకుడికి ఈ అవకాశం రావడంతో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది అనీ కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

## గుండే పోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి సంతాపం





**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా లోని ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఆ ది ఎా ం౦ ం హైదరాబాద్ లోని కామినేని హాస్పిటల్ లో గుండే పోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఏం.ప్రసాద్ కుటుంబానికి సోమవారం వారి స్వగ్రామం వనపర్తి జిల్లా చిట్యాల గ్రామం లోని వారి స్వగృహం నందు జిల్లా ఎస్పీ రితి రాజ్, అదనపు ఎస్పీ ఎన్.రవి ఆదేశాల మేరకు ఆలంపూర్ సి.ఐ రాజు నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు. వారి చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను రూ.20 వేలు అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను సి. ఐ ఓదారుస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల, ఇతర జిల్లాల పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** సోమవారం ఉండవెల్లి మండల పరిధిలోని మెన్నిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెన్నిపాడు గ్రామ సర్పంచ్ బజరన్న, ఉపసర్పంచ్ బీమన్న, ఎంపీటీసీ విజయమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో సోమ వారం కల్వకుర్తి మండల పరిధి లోని వివిధ గ్రామాలకు చెందిన 47మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తాసిల్దార్ ఇబ్రహీం లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## జంతువులను ప్రేమించండి - జీవ హింసను విడనాడండి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జంతు హింస నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, నోరు లేని మూగ జీవాలను హింసించకుండ వాటికి కనీస ప్రేమ ఆప్యాయత చూపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులతో కలిసిన జంతు హింస నివారణ పై రూపొందించిన గొడపత్రిక, కరదీపికను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నోరులేని మూగ జీవాలను ఆప్యాయతగా చూడాలని జీవ హింస నివారణ ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ వ్యక్తి కూడా జంతు హింసకు పాల్పడకూడదని చెప్పారు. వీధుల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతు ప్రాణుల పట్ల కరుణతో వ్యవహరించాలని, వాటికి తాగునీరు, ఆహారం అందించాలని చెప్పారు. జంతు సంరక్షణ కోసం సేవ చేసే వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పాటు పడాలని సూచించారు.

## మనిషి జీవితంలో డిజిటల్ మార్కెటింగ్ ఒక అంతర్భాగం

### - పియు రిజిస్టర్ ప్రొఫెసర్ గిరిజమంగా తయారు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాల మూరు విశ్వవిద్యాలయం లైబ్రరీ ఆడిటోరియంలో సోమవారం డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ రిజిస్ట్రార్ గిరిజ మంగతా యారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో డిజిటల్ మార్కెటింగ్ మానవ జీవితంలో అంతర్భాగం అయింది అన్నారు మారుమూల ప్రాంతాలలో తయారుచేసిన ఉత్పత్తులకు ప్రపంచ స్థాయిలో ఎక్కడైనా మార్కెటింగ్ చేయ వచ్చని అన్నారు స్పీకర్ ప్రొఫెసర్ చేతన్ శ్రీ వాస్తవ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ నేటి యుగంలో ప్రతిదీ ఆన్లైన్లోకి వెళ్లిందని ఇంటర్నెట్ మన జీవితాలను మెరుగుపరిచిందని అన్నారు ఆన్లైన్ షాపింగ్ టికెట్ బుకింగ్ రీఛార్జ్ బిల్ మొదలగు చెల్లింపులు ఇంటర్నెట్ ద్వారా పొంద వచ్చని ప్రస్తుత మార్కెట్ గణాంకాలను పరిశీలిస్తే 80 శాతం మంది దుకా ణాలు ఎవరైనా మార్కెటింగ్ కొనడానికి లేదా అమ్మడానికి ఆన్లైన్లోనే పరిశో ధన చేస్తారని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్, కుమార్ చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్ ,కన్వీనర్ డాక్టర్ అర్జున్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ కే నాగసుధ, కోఆర్డినేటర్స్ మిస్టర్ జావేద్ డాక్టర్, ఎం అరుంధతి రెడ్డి, అధ్యాపకులు రవికుమార్, గాలెన్న, రంగప్ప, సతీష్, జిమ్మీ కార్టూన్, వెంకటేష్, ప్రదీప్ మరియు డిజిటల్ కొల్లాపూర్ పీజీ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకం తప్పనిసరి

### - జిల్లా రవాణా శాఖ అధికారి అవినాష్ నాయక్ చౌహాన్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలని జిల్లా రవాణాశాఖ అధికారి అవినాష్ నాయక్ చౌహాన్ పేర్కొన్నారు. 35వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాదం జరిపినప్పుడు అక్కడికి అక్కడికే మృతి చెందుతున్నారని తెలిపారు. హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ప్రాణాలు రక్షించుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రమాదంలో ఇంటి యజమాని ప్రాణాలు కోల్పోవడం వలన వారి కుటుంబ సభ్యులు కూడా రోడ్డున పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన సూచించారు.

## రైలు కిందపడి యువకుడు మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఆదివారం రాత్రి మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. రాజోలి మండలం తుమ్మలపల్లికు చెందిన ఉదస్ రెడ్డి జ్యోతి కుమారుడు శ్రవణ్ కుమార్ రెడ్డి (25) హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ఫైనల్‌ఇయర్ చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవులకు స్వగ్రామానికి వచ్చి ఆదివారం తిరిగి కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు. హాస్టల్‌కు చేరుకున్నావా లేదా అని కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో దీంతో శ్రవణ్ కుటుంబ సభ్యులు అతడి ఫ్రెండ్స్‌కు ఫోన్ చేయగా రావడానికి ఆలస్యం అవుతోందని చెప్పాడని స్నేహితులు తెలిపారు. ఇదిలా ఉండగానే శ్రవణ్ మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాలేజ్‌కి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన కొడుకు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. కాగా, శ్రవణ్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్ :** మునిసిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన జలనిల శ్రీనివాస్ (55) ఊపిరితిత్తుల వ్యాధితో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుమారుడు జలనిల పవన్ కు రూ.5వేలు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎస్సి సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, నాయకులు గాంధీ బాలరాజు మహమ్మద్ అస్లాం లతీఫ్ మన్సూర్ అలీ ఫజల్ రజక రవి సత్యనారాయణ నాగవరం భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఓదార్చుతూ మీ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## విశ్రాంత జీవితానికి పిఎఫ్ భరోసాగా నిలుస్తుంది

### -పీఎఫ్ నోడల్ ఆఫీసర్ రమేష్ చావా




**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల రిటైర్మెంట్ తర్వాత మిగతా విశ్రాంత జీవితానికి ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ఆసరాగా నిలిచి భరోసానిస్తుందని జోగులాంబ గద్వాల జిల్లా పీఎఫ్ నోడల్ ఆఫీసర్ రమేష్ చావా అన్నారు.పీఎఫ్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'నిధి ఆప్కే నిక్కట్ 2.0' కార్యక్రమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అలంపూర్ మాటోస్సోరి స్కూల్ లో పీఎఫ్ ఖాతాదారుల సమస్యలపై సదస్సు నిర్వహించారు.భవిష్య నిధి పథకం సభ్యులకు సామాజిక భద్రత కల్పించడంలో ఇది సహాయపడుతుందని తెలిపారు.అనంతరం ఆయన పలు సమస్యలపై అవగాహన కల్పిస్తూ పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన ఈపీఎఫ్ యాక్ట్,పలురకాల పెన్షన్లు,ఈడీఎల్ఐ ఇన్సూరెన్స్ గురించి సభ్యులకు అవగాహన కల్పించి,ఆన్ లైన్ లో సభ్యుల జీవన్ ప్రమాణ్ పంపించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది దీక్షిత్,పరమేశ్వర్ పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని పెద్ద తాండ-అర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామం చాయతీ భవనా న్ని, అంగన్వాడీ భవనం లను జిల్లా జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం తరువాత పెద్ద తండా సర్పంచ్ జయరాములు నాయక్, వార్డ్ మెంబర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఎత్తం రవి, పాక్స్ చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, రాజపేట సర్పంచ్ మాధవ రెడ్డి , గ్రామ పెద్దలు సర్య,బిచ్య, భీమ, లోక్య, సురేష్, శంకర్, లింబ్యా, నెహ్రూ, వార్డు సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## ప్రమోషన్‌లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలి - టియస్ యుటియఫ్.




**అయిజ మేజర్‌న్యూస్:** అయిజ మండలం లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని 120 మంది సభ్యత్వం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంగా ఏర్పడిన ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంలో పరిష్కారం కానీ సమస్యల పట్ల చిత్తశద్ధితో వ్యవరిస్తూ నుతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, విద్యా వ్యవస్థలో ఖాళీగా ఉన్న పోస్ట్‌లను అనుబంధ డిఎస్‌సి ద్వారా వెంటనే భర్తీ చేయాలని, 317 జీఓ ద్వారా స్థానికతను కోల్పోయిన వారికి తగిన న్యాయం చేస్తూ వారిని స్థానిక జిల్లాలకు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న డి ఏలను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవి, యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్‌కు పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అయిజ మండల నూతన కమిటీనీ జిల్లా ఉపధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ లో మండల అధ్యక్షులుగా సురేష్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ హుస్సేన్ మరియు రమాదేవి, ప్రధాన కార్యదర్శి గా ప్రశాంత్ బాబు, కోశాధికారి గా కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా మదుబాబు, భాస్కర్, రాజేశ్వరి, విజయ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులు హన్మంతు రెడ్డి, రాజశేఖర్, తిలక్ మండల అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ బాబు, మండల కమిటీ సభ్యులు సయ్యద్, కిరణ్ కుమార్, లక్ష్మణ్, విజయ్ కుమార్, మదు బాబు, సతీష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ గ్రామ సర్పంచ్ పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి కల్లుగోట్ల సర్పంచ్ హుస్నీరేసాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమవారం రోజు అల్లంపూర్ నియోజకవర్గం లోని ఉన్న దళిత మహిళల జడ్పిటిసి ఎంపీపీలు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఉండవెల్లి మండలం జడ్పిటిసి రాములమ్మ ఎంపీపీ బి సమలు కలెక్టర్కు తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎర్రవల్లి లో మంత్రి చేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి చేతుల మీదుగా చేసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు మంత్రని అవమానపరిచే విధంగా అదే రోజు రాత్రి ఉండవెల్లి మండలం కలుగుట్ల గ్రామంలో నిర్మించిన కేజీబీవీ భవనంకు మళ్ళీ ప్రారంభోత్సవం చేయడం చాలా విడ్డూరమని ఒక మంత్రి చేతుల మీదుగా చేసిన ప్రారంభోత్సవాన్ని అవమానపరిచే విధంగా వీరిద్దరూ చేశారని వీరిపై చట్టరితే చర్యలు తీసుకొని అలాగే ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి కలుగొట్ల గ్రామ సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని దళిత జడ్పిటిసి ఎంపీపీలు ఇతర మండలాల జడ్పిటిసి ఎంపీపీలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం అందజేశారు. కలుగుట్ల గ్రామంలో ఉన్న జడ్పిటిసి రాములమ్మను ఎంపీపీ బీసమ్మను అవమానపరిచే విధంగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే గ్రామ సర్పంచ్ వ్యవహరించారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి ఎం సంతోష్ కు ప్రజా ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జెడ్పిటిసి కాశపోగు రాజు అల్లంపూర్ ఎంపీపీ బేగం కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్ తేజ పాల్గొన్నారు.

## అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం 10 లక్షలు ఇవ్వాలి : వ్యవసాయ కార్మిక సంఘం



**పాలమూరు మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలకు 120 గజాలు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ రవి నాయక్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది పేదలు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ నాలి చేసుకుని బ్రతికే కష్టజీవులు పేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 5 లక్షలు,రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన లబ్ది దారులకు పంచాలని, ఫారెస్ట్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదురుగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో జహంగీర్, నగేష్,యాదయ్య, నర్సిములు పాల్గొన్నారు.

## బాగ్మార్ షాబ్ దర్గా లో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన ఎండి షఫీ ఆంధ్ర బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పిలుపుమేరకు బాగ్ మార్ సాబ్ దర్గా లో పూజా కార్యక్రమం అనంతరం శుభకార్యం లో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి నజీర్, ఉపాధ్యక్షులు ఎండి ఒలియోద్దీన్, కౌకుంట్ల మండల ఉపసర్పంచ్ నీలి నరసింహులు, అఖిల్ పాష ఎండి యూసుఫ్ ,ఎండి హుస్సేన్, ఎండి ఖలీల్, ఎండి ఫజలూర్ రెహమాన్, ఎండి సుల్తాన్, ఎండి రఫీ, ఎండి ఫసి, జక్లేర్ అలీముద్దీన్ , జేఎన్టీయూ సీనియర్ అసిస్టెంట్ షమీమ్మ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కృష్ణ తో పాటు లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. నూతన టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా ఎం నరసింహ ప్రధాన కార్యదర్శిగా ఈ జంగయ్య కోశాధికారిగా మల్లేష్ మహిళా కార్యదర్శిగా వై. దీప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ చిన్నయ్య లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగమయ్య వెంకన్న శ్యామలయ్య దుర్గాప్రసాద్ తిరుమలేష్ సాయి రమేష్ భాస్కరరావు ఫిరోజ్ దినేష్ బాలగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రవి నాయక్‌కు సమ్మె నోటీసు అందజేసిన ట్రేడ్ యూనియన్లు



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 16 జరిగే సమ్మె విషయమై సకల కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును కలెక్టర్ రవి నాయక్ కు సోమవారం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు గణేష్, టీఎస్టీయూసీ జిల్లా నాయకులు ధన్వాడ రాములు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ కలిసి దేశవ్యాప్తంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన ఫిబ్రవరి 16న సమ్మె జరగబోతుందని. సమ్మెలో జిల్లాలోని స్కీమ్ వర్కర్లు, గ్రామపంచాయతీ, మున్సిపల్, అంగన్వాడి ,ఆశ, వివో ఏ, భవన నిర్మాణము కార్మికులు, హమాల్లిలు తదితర రకాల అందరూ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## - జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలో 18 సం.లోపు ఆడపిల్లలకు, 21 సం.లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరిత్యా నేరం అని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని సమీకృత కార్యాలయాల సమావేశము హాలు నందు ఎం వి ఫౌండేషన్ వారి అధ్వర్యంలో "వద్దు మాకు పెళ్లి, బడికే పోతాం మేం" అనే పోస్టర్‌ను అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారి తల్లి తండ్రులపై, వారికీ సహకరించిన, ప్రోత్సహించిన, పెళ్లి చేసుకున్న వరుడు శిక్షకు అర్హులన్నారు. ఇందుకుగాను 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్షరూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అటువంటి కేసులు ఏమైనా మీ దృష్టికి వస్తే పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, డిపిఆర్ఓ చెన్నమ్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఎంవి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎం.సాయికుమార్, కిరణ్ పాల్గొన్నారు.

# నేడు జడ్పీ సర్వసభ సమావేశం

## - జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఉష



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నేడు (ఈనెల30న మంగళ వారం) జిల్లా స్థాయి ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా కేంద్రం లోని ఎస్. జె. ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఉదయం 11:00 గంటలకు నిర్వహిం చడం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జడ్పీ ముఖ్య కార్య నిర్వహణ అధికారిణి ఉష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన నాగర్ కర్నూల్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవన్ ఎక్స్చేంజ్ భవన సమీపంలో గల ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభం కానుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు సమావే శానికి హాజరుకావాలని కోరుతూ జిల్లా గౌరవ మంత్రివర్యులు, ప్రజా ప్రతిని ధులు, జడ్పీటీసీలకు సమావేశం అజెండా అంశాలతో సమాచారం పంపినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆమె నేడు ఒక ప్రకటనలో కోరారు.

# భారీ ఎత్తున మద్యం పట్టివేత

## - 55 కాటన్ల కర్ణాటక మద్యంను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రానికి చెందిన 55 కాటన్ల మద్యం అక్రమంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదివారం రాత్రి ఒక కారులో తరలి వెళుతున్నాడంతో జోగులాంబ గద్వాల జిల్లా డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ బనవత్ పటేల్ తన సిబ్బందితో నిఘా ఉంచి మద్యమును ఒక కారును ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అల్లంపూర్ ఎక్సైజ్ కార్యాలయం కు తరలించారు. డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ బనవత్ పటేల్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ డిటిఎఫ్ సీఐ సిబ్బంది అక్రమంగా మద్యం తరలింది వెళుతున్న కారుపై నిఘవుంచి 55 కాటన్ల మద్యం పట్టుకోవడం జరిగిందన్నారు. ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలో 5280 ఒరిజినల్ విస్కీ ఒక్కొక బాటిల్ 90 మిల్లీలీటర్ల ప్యాక్ ఉన్నదని మొత్తం 55 కాటన్ లు ఉన్నాయని 475.2 లీటర్ల ఎన్ డి పి ఎల్ రేటు 40 రూపాయలు కలిగి ఉన్నదని అన్నారు. ఈ మధ్యనే ఫోర్ వీలర్ టాటా విస్టా వెహికల్ నెంబర్ ఏపీ 21 ఏ ఎల్ 2731 లో వడ్డే రమేష్ వడ్డే ప్రతాప్ ఇద్దరు బొంకూరు గ్రామానికి చెందిన వ్యక్తులని వీరు ఫోర్ వీలర్ లో తీసుకు తీసుకు వెళ్తుండగా ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ ఈమధ్య కర్ణాటక రాష్ట్రం రాయచూర్ వైన్ షాపు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు కు అలంపూర్ క్రాస్ రోడ్ పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర మద్యం పట్టుకోవడం జరిగిందన్నారు. కారును మధ్యాహ్నం పట్టుబడిన వ్యక్తిని అల్లంపూర్ ఎక్సైజ్ సిఐ కార్యాలయంలో ఎక్సైజ్ ఎస్సై అనంతరెడ్డికి అప్పజెప్పి కేసు నమోదు చేయడం జరిగిందని డిటిఎఫ్ ఎక్సైజ్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అధికారులు సమస్యలపై స్పందించాలి

## - పదవికాలం ముగిసిన విద్యుత్ సమస్య తీర్చలే - మండల సర్వసభ్యసమావేశంలో సర్పంచ్‌ల ఆవేదన





**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** అధికారులు గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషిచేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయాగ్రామాల సర్పంచ్ లు కోరారు. సోమవారం వీపనగండ్ల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పానుగంటి కామేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అధికారుల సమన్వయంతో సర్పంచ్ లు శక్తి వంచన లేకుండా కృషి చేశారాని ఎంపీపీ వారి సేవలను కొనియాడారు. సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్ లు తాము పదవి చెప్పట్టిన నాటినుంచి నేటివరకు జరిగిన మండల. గ్రామ సమావేశాలలో గ్రామాలలో క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడంతో పాటు పాఠశాలలు. ప్రధాన కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫర్ లకు కంచె ఏర్పాటు చేసి ఎర్థింగ్ సమస్య తీర్చాలని కోరిన ఫలితం లేకపోయిందని వాపోయారు. కనీసం పదవికాలం ముగుస్తున్న చివరి సమావేశంలో అయిన మా సమస్యలను గుర్తించి పరిష్కరా చర్యలు చెప్పట్టాలని సర్పంచ్ లు సమావేశం దృష్టికి తెచ్చారు. అదేవిధంగా రైతుల పంటల సాగుకోసం సాగునిటీ సమస్య తలెత్తకుండా జూరాల. భీమా పంటకాలువల్లో పేరుకుపోయిన జమ్ము ఇసుక మెటలను తొలగించాలని ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. తహసీల్దార్ వరలక్ష్మి. ఎంపీడీఓ కథలప్ప. డాక్టర్ వంశీకృష్ణ. ఏఒ డాకేశ్వర్ గౌడ్ తదితర అధికారులు ఆయా శాఖల ప్రగతిని సమావేశంలో చదివి వినిపించడం జరిగింది.అంతకు ముందు జడ్పీటీసీ మాధురికిరణ్ గౌడ్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్న సమయంలో తాము చేసే పనులే శాశ్వతంగా నిలుస్తాయని జడ్పీటీసీ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ లను ఎంపీపీ కామేశ్వర్ రావు శాలువా.పూలమాల మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజాప్రతినిధులు అధికారులు గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి.మండల కో ఆప్షన్ సభ్యురాలు మౌలాన్ బీ రజాక్ ఏపీవో శేఖర్ గౌడ్. అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మి నారాయణమ్మ ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి







**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్ :** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా మెలగాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, 100 మీటర్స్, 200 మీటర్స్ లాంగ్ గేమ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్స్ ను శాంతికపోతాలను, బెలూన్స్ ఎగురవేసి వాలీబాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని, నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తానని తెలిపారు.

# పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన!

## - కసరత్తు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం - ఎంబీ రికార్డులు ఉంటేనే బిల్లుల చెల్లింపులు



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** సర్పంచ్‌ల పదవీ కాలం ఈ జనవరి నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అమలులోకి రానున్నది.పంచా యతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగిన విషయం తెలిసిందే. వీరి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తున్నది. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తిచేసింది. పంచాయతీలవారీగా స్పెషల్ ఆఫీసర్ల జాబితాను సిద్ధం చేసింది. ప్రభుత్వం అడిగిందే తడువుగా జాబితాను పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. ఆయా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు జిల్లాలో 647 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లను నియమిస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలలో పనిచేస్తున్న వీరికి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు గ్రామ పంచాయతీలను కేటాయించనున్నారు. వీరిపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ఎంబీ రికార్డులుంటేనే చెల్లింపులు జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు తమ పదవీ కాలంలో చేపట్టిన బిల్లుల చెల్లింపులకు కచ్చితంగా ఎంబీ రికార్డులు ఉండాల్సిందేనని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ఎఫసీ, జనరల్ ఫండ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో వివిధ పనులను చేపట్టడం జరిగింది. ఆయా పనుల్లో చాలావాటికి బిల్లులు చెల్లింపులు జరగలేదు. పదవీ కాలం ముగుస్తున్నా చేసిన బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ వద్ద ప్రస్తావించగా పంచాయతీలలో పూర్తిచేసిన పనులకు సంబంధించి ఈనెలాఖరులోగా ఎంబీరికార్డులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు, స్టాక్ రిజిస్టర్ ఉంటే బిల్లులు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

# జిల్లాలో నేడు ఎమ్మెల్యే మేఘారెడ్డి పర్యటన



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో నేడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉదయం 7 గంటలకు గోపాల్‌పేట మండలం బుద్ధారం గ్రామ పాటిగడ్డ తాండ గ్రామపంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 7:30 గంటలకు పోలికే పహాడ్ గ్రామ ఆముదాలకుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభం, 8:30 గంటలకు రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామ నూతన పంచాయతీ భవనం ప్రారంభం, 10:30 వనపర్తి మున్సిపాలిటీలో బడ్జెట్టు ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం :12:00 గం. పెబ్బేరు మండలం తాటిపాముల గ్రా. - త్రాగు నీటి ట్యాంక్ ప్రారంభోత్సవం, మధ్యాహ్నం :12: 30 గం. కంబాలపూర్ గ్రా. గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం %ఒ% త్రాగునీటి ట్యాంక్ ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 1:00 గం. పెబ్బేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ఓపెనింగ్ (అంబేద్కర్ నగర్), మధ్యాహ్నం 1:30గం. పెబ్బేరు %వీణా% కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ, భోజన విరామం అనంతరం, మధ్యాహ్నం 2:30 గం.పాతపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం భవనం, అంబేద్కర్ నగర్ లో ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వేయించిన బోర్ ఓపెనింగ్, మధ్యాహ్నం 3:00 గం. లకు సుగూర్ గ్రా.- అంగన్వాడీ స్కూల్ బిల్డింగ్ ప్రారంభోత్సవం, 4:00 గం పెంచికలపాడు -వాల్మీకి కమ్యూనిటి భవనం ప్రారంభం, 4:30 ని. తోమాలపల్లి గ్రామంలో వాల్మీకి కమ్యూనిటి భవనం ,సాయంత్రం 5:00 గం. లకు యాదవ కమ్యూనిటి భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు.